క్లుప్తంగా

ఘనంగా సత్యసాయి ఆరాధనోత్సవాలు



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

రంగంపేట: భగవాన్ సత్యసాయి ఆరాధనోత్సవాలు మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో తెల్లవారుజామున ఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తన, శ్రీసత్యసాయి చిత్రపటానికి, పాదుకలకు సహస్రనామార్చన చేశారు. రంగంపేట సత్యసాయి సమాజ సేవా కేంద్రంలో వేమగిరి పరమహంస యోగానంద నేత్ర వైద్యాలయ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి 60 మంది రోగులకు పరీక్షలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సమన్వయకర్త ఎల్.శ్రీనివాసరాజు, జోనల్ కన్వీనర్ మల్రెడ్డి వీర్రాజు, వి.వెంకట్రావు, జి.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

బైక్ ఢీకొని వ్యక్తికి గాయాలు

బిక్కవోలు: మండలంలోని కాపవరం గ్రామంలో బైక్ ఢీకొట్టడంతో వ్యక్తికి గాయాలైనట్లు ఎస్ఐ పి.బుజ్జిబాబు సోమవారం తెలిపారు. ఆయన చెప్పిన వివరాల మేరకు కాపవరం గ్రామానికి చెందిన సత్యంశెట్టి శ్రీనివాసరావు కూలీ పని నిమిత్తం కాపవరం సెంటర్‌లో ఉండగా గంగూలూరి పాకల నుంచి బైక్ వేగంగా వచ్చి అతడిని ఢీకొట్టింది. దీంతో శ్రీనివాసరావు ముఖానికి గాయాలవ్వడంతో అతడిని అనపర్తి సీహెచ్‌సీ తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆసుపత్రి సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

సచివాలయాల్లో గ్రామసభలు



గ్రామ సభలో మాట్లాడుతున్న ఎంపీడీఓ విజయభాస్కర్

పెదపూడి: సోమవారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా సచివాలయాల్లో గ్రామ సభలు నిర్వహించారు. పెదపూడిలో జరిగిన గ్రామ సభలో సచివాలయానికి వచ్చే ఆదాయ, వ్యయాలు, రహదారులు, డ్రైనేజీ, తాగునీటి వసతి ఏర్పాటు అంశాలపై ఎంపీడీవో విజయభాస్కర్ వివరించారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని చెప్పారు. కార్యక్రమాల్లో ఈఓపీఆర్డీ కె.హరికృష్ణ సత్యరెడ్డి, సర్పంచులు కలవల కృష్ణమూర్తి, వుండ్రు చంద్రకళ, ఎంపీటీసీ సభ్యులు, కార్యదర్శులు మన్యం శ్రీనివాసు చౌదరి, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

రంగంపేట: రంగంపేటలోని సాయినగర్‌లో కొలువైన వీరభద్రస్వామి ఆలయ వార్షికోత్సవం సోమవారం ఘనం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మే 1వ తేదీ వరకూ ఉత్సవాలు జరుగుతాయని, అదే రోజున ఆలయం వద్ద భారీ అన్నసమారాధన నిర్వహిస్తామన్నారు. ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు ఉదయం స్వామివారి చిత్రపటాన్ని సప్తరథంపై ఊరేగించారు. కార్యక్రమంలో యానాపు త్రిమూర్తులు, బొట్టు స్వామి, కేతా సత్తిబాబు, మద్దిపాటి సాయి సుధీర్, కొండి జమీ తదితరులు పాల్గొన్నారు.

కానేడులో రెండు బైక్‌ల ఢీ

బిక్కవోలు: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలైనట్లు ఎస్ఐ పి.బుజ్జిబాబు తెలిపారు. సోమవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం ద్విచక్రవాహనంపై వెళుతున్న రంగాపురానికి చెందిన అనసూరి సూర్యచంద్రరావు అనే వ్యక్తిని బలభద్రపురం గ్రామశివారుల్లో కానేడు పెట్రోలు బంకు వద్ద ఎదురుగా వస్తున్న మరో బైక్ ఢీకొట్టింది. ఈ ఘటనలో గాయాలపాలైన సూర్యచంద్రరావును 108లో అనపర్తి సీహెచ్‌సీ తీసుకెళ్లి ప్రథమ చికిత్స అనంతరం కాకినాడ తరలించినట్లుగా ఆయన తెలిపారు.

రాష్ట్రంలో సుపరిపాలన



సీతానగరంలో పథకాలను వివరిస్తున్న కొండలరావు

సీతానగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని గృహసారథి మద్దాల కొండలరావు అన్నారు. ఆయన ఆధ్వర్యంలో సోమవారం సీతానగరంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. బుక్‌లెట్‌లో ఉన్న ప్రశ్నలకు జవాబులు రాబట్టి, మిస్డ్ కాల్ చేశారు. అనంతరం ఇంటి వద్ద, సెల్ ఫోన్లకు మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్లు అతికించారు. తవిటికి డేవిడ్ రాజ్, వలంటీర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్ పాలనలో మెరుగైన వైద్యం



కోటికేశవరంలో పీహెచ్‌సీని ప్రారంభిస్తున్న మంత్రులు రజిని, చెల్లుబోయిన వేణు



సాయి ఎమర్జెన్సీ హాస్పటల్ ఎండీ విజయకుమార్‌ను సత్కరిస్తున్న మంత్రులు

- మంత్రి విడదల రజిని
- శ్రీరంగపట్నంలో చెక్కుల పంపిణీ

మధురపూడి: రాష్ట్రం అభివృద్ధి, పేదల సంక్షేమం, ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని రాష్ట్ర ఆరోగ్య, వైద్య విద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి విడదల రజిని అన్నారు. ఆయన బాటలోనే ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, గణేష్‌లు పయనిస్తున్నారన్నారు. కోరుకొండ మండలం శ్రీరంగపట్నంలో సోమవారం ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి రజిని.. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.లక్ష చొప్పున పరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరఫున అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుని సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు కళాకారులు మృతి చెందడం, ఎనిమిది మంది క్షతగాత్రులవ్వడం బాధాకరమన్నారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారికి వెంటనే సహాయ చర్యలు అందించడం జక్కంపూడి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ, ప్రతి రెవెన్యూ మండలానికి మూడు పీహెచ్‌సీలను ఏర్పాటు చేయడంతో పాటు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా వైద్యాన్ని పేదలకు అందుబాటులోకి తెచ్చిన ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. మండలంలోని కోటికేశవరంలో రూ.1.54 కోట్లతో నిర్మించిన పీహెచ్‌సీని ప్రారంభించారు. బీసీ సంక్షేమం, జిల్లా ఇన్‌చార్జి మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీలకు న్యాయాన్ని అందించడం కోసం, సమగ్ర కులగణన కార్యక్రమాన్ని చేపట్టనున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచులు మద్దాల పెద్ద అమ్మాజీ, ముడే సింధూ దివ్య, జెడ్పీటీసీలు కర్రి నాగేశ్వరరావు, వాసంశెట్టి పెద్ద వెంకన్న, గుర్రాల జోత్స్న, కోరుకొండ ఎంపీపీ ఉల్లి వీరవెంకట సత్య సూర్యకుమారి, వైఎస్సార్ సీపీ యువజన విభాగం ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జి జక్కంపూడి గణేష్, మండల కన్వీనర్లు అడపా కనకరాజు, గణేశుల పోసి, నాయకులు మద్దాల రమణ, ఎంపీడీఓ నరేష్‌కుమార్, తహసీల్దార్ పాపారావు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సాయి హాస్పిటల్ ఎండీ విజయ కుమార్‌కు సత్కారం

ప్రజలకు మంచి వైద్యం అందించి, వారి ప్రాణాలను కాపాడుతున్న డాక్టర్లందరూ ప్రాణదాతలే అని జిల్లా ఇన్‌చార్జి మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. శ్రీరంగపట్నంలో ప్రమాదంలో క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలందించిన రాజమహేంద్రవరానికి చెందిన సాయి ఎమర్జెన్సీ హాస్పిటల్ ఎండీ విజయకుమార్‌ను సత్కరించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు జక్కంపూడి రాజా మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ వర్తించని రోగులకు సైతం వైద్యం ఉచితంగా అందజేసిన ఘనత ఆయకే దక్కిందన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య, వైద్య విద్య శాఖ మంత్రి విడదల రజిని, వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ నక్కా రాంబాబు పాల్గొన్నారు.

సాగునీటి సమస్యపై కలెక్టర్‌కు వినతి



కలెక్టర్ కృతికాశుక్లాకు సమస్య వివరిస్తున్న రైతు నేత వుండ్రు సత్యనారాయణ

పెదపూడి: కరకుదురులోని పొలాలకు సాగునీరందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్య పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాకు హితకారిణి సమాజం డైరెక్టర్, రైతు నేత వుండ్రు సత్యనారాయణ విన్నవించారు. సోమవారం కాకినాడ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన స్పందన కార్యక్రమంలో ఈ మేరకు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. చింతపల్లి లాకుల నుంచి వచ్చే కాలువ నీటి ఆధారంగా కరకుదురులో 1023 ఎకరాలు సాగవుతున్నాయని, అయితే కాలువ ఆక్రమణ, ఆధునికీకరణకు నోచుకోకపోవడం, అక్రమ తూముల ఏర్పాటుతో శివారు ప్రాంతాలకు నీరందడం లేదని తెలియజేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ మేకా రామకృష్ణ, వాసంశెట్టి మాధవ తదితరులున్నారు.

పాదయాత్రకు అనుమతి నిరాకరణ సరికాదు



గోకవరంలో ర్యాలీ చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం సభ్యులు

గోకవరం: రంపయర్రంపాలెంలోని సుందరమ్మ సత్రం భూములకు బహిరంగ వేలం నిర్వహించాలని కోరుతూ తలపెట్టిన పాదయాత్రకు పోలీసులు అనుమతి నిరాకరించడం సరికాదని ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు అన్నారు. పోలీసుల తీరుకు నిరసనగా సోమవారం రంపయర్రంపాలెంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు, ఎండోమెంట్ శాఖ అధికారులు భూస్వాములకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఈ భూముల విషయంలో రాజీలేని పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ కన్వీనర్ శ్రీకాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సోషల్ ఆడిట్ యాప్ వినియోగంపై అవగాహన



అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో స్వామినాయక్

అనపర్తి: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలతో సోమవారం ఎంఈవో కార్యాలయంలో సోషల్ ఆడిట్ యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న మండపేట ఎంఈవో స్వామినాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మనబడి నాడు-నేడు, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా కానుక తదితర ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ప్రతి విషయాన్ని పారదర్శకతతో తల్లిదండ్రులకు తెలియజేయడం కోసం ప్రభుత్వం సోషల్ ఆడిట్‌ను నిర్వహిస్తున్నామన్నారు. డైట్ ఫ్యాకల్టీ కె.గంగాధర్‌రావు, సీఎంవో కె.శ్రీనివాసరావు, ఐఈ కోఆర్డినేటర్ ఎస్.కనకబాబులు మాట్లాడుతూ సోషల్ ఆడిట్ యాప్‌లో ఆరు డొమైన్స్, 47 సబ్ డొమైన్స్ ఉంటాయన్నారు. యాప్ ప్రధాన ఉద్దేశం, యాప్‌ను ఏ విధంగా రిజిస్టర్ చేసుకోవాలి, యాప్‌లో నమోదు తదితర అంశాలపై శిక్షణనిచ్చారు.

వెయిట్‌లిఫ్టర్‌కు అభినందనలు



బాలకృష్ణను అభినందిస్తున్న కలెక్టర్ మాధవీలత

రాజమహేంద్రవరం రూరల్: వెయిట్‌లిఫ్టింగ్‌లో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తూ, పతకాలు సాధిస్తున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికుడు అర్జి బాలకృష్ణ యువతకు ఆదర్శనీయమని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అన్నారు. కలెక్టర్‌ను సోమవారం రాత్రి బాలకృష్ణ కలిసి, రాష్ట్రస్థాయి పోటీల్లో తాను గెలిచిన పతకాలను చూపించాడు. ఆయన మాట్లాడుతూ బొమ్మూరు నేతాజీనగర్‌లో డీవీవీ సత్యనారాయణ దగ్గర పవర్ లిఫ్టింగ్‌లో శిక్షణ తీసుకుంటున్నానన్నారు. కేరళలో ఈనెల నాలుగు నుంచి ఆరోతేదీ వరకూ జరిగిన జాతీయస్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరఫున పాల్గొని పలు పతకాలు సాధించానన్నాడు.

జగనన్నే మా భవిష్యత్ విజయవంతం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వరుపుల సుబ్బారావు

అనపర్తి: 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమం అత్యంత విజయవంతమైన సర్వేగా నిలిచిందని అనపర్తి నియోజకవర్గ పరిశీలకులు వరుపుల సుబ్బారావు అన్నారు. అనపర్తిలో సోమవారం వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగనన్నే మా భవిష్యత్ సర్వేలో కోటి కుటుంబాలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు మద్దతుగా నిలిచారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు పూర్తి స్థాయిలో సంతృప్తినిచ్చాయన్నారు. రాబోయే ఎన్నికల్లో అనపర్తి నియోజకవర్గంలో డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి గత ఎన్నికల కంటే భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని చెప్పారు. సమావేశంలో రెడ్డి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి, చిర్ల వీర్రాఘవరెడ్డి, పోతుల ప్రసాద్‌రెడ్డి, గుత్తుల రమణ, కర్రి శ్రీవెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పలువురికి వైద్యసేవలు

సీతానగరం: మండలంలోని రఘుదేవపురం, చినకొండేపూడి గ్రామాల్లో సోమవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. రఘుదేవపురంలో 545 మందికి, చినకొండేపూడిలో 525 మందికి సీతానగరం పీహెచ్‌సీ డాక్టర్ ఎస్.రాజు వైద్యసేవలు అందించారు. మంచంపై ఉన్న రోగుల ఇళ్లకు వెళ్లి చికిత్స చేశారు.

సూపర్‌వైజర్ సుధాకర్, ఎంఎల్‌హెచ్‌పీలు స్పందన, దుర్గ, ఏఎన్‌ఎంలు రమణ, కృష్ణవేణి, విశాలాక్షి పాల్గొన్నారు.

ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం



అవార్డు అందుకుంటున్న రాజానగరం పంచాయతీ కార్యదర్శి ప్రసాద్



సర్పంచ్‌లను సత్కరిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీలు

మధురపూడి: పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కోరుకొండ మండలంలోని 22 గ్రామాల్లో సోమవారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బూరుగుపూడిలో కార్యదర్శి తాతపూడి జాకబ్‌రాజు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ప్రతి జిల్లాలోని 27 పంచాయతీలకు జిల్లాస్థాయి పురస్కారాలు అందించడం అభినందనీయమన్నారు. అలాగే కాపవరంలోని గత మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ పీఎస్ నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో సభ జరిగింది. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉల్లి వీర వెంకట సత్య సూర్యకుమారి, సర్పంచుల సమాఖ్య మండలాధ్యక్షుడు కడియాల పాపారావు పాల్గొన్నారు.

రంగంపేట: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రిమ్మలపూడి శ్రీదేవి అధ్యక్షతన పంచాయతీరాజ్ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో ఉత్తమ పంచాయతీలుగా ఎంపికైన కోటపాడు, దొడ్డిగుంట, వెంకటాపురం, పెదరాయవరం, సుభద్రంపేట, ఈలకొలను, ముకుందవరం గ్రామ సర్పంచ్‌లు గవరసాని లక్ష్మీదుర్గ, కారి సంజీవరావు, ముంగి గంగరాజు, బరగటి సుజాత, కూటి సాయితాతారావు, చింతపల్లి సత్యనారాయణ తదితరుల్ని ఎంపీపీ శ్రీదేవి, జెడ్పీటీసీ రాంబాబు, ఎంపీడీఓ శ్రీరామరాజు సత్కరించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

బిక్కవోలు: బిక్కవోలు మండల పరిషత్ కార్యాలయం వద్ద పంచాయతీరాజ్ దినోత్సవం జెడ్పీటీసీ సభ్యురాలు రొంగల పద్మావతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ పంచాయతీలుగా ఎంపికైన తొస్సిపూడి, కొమరిపాలెం, కాపవరం, ఊలపల్లి, పందలపాక సర్పంచ్‌లు కొవ్వూరి సీతారత్నం, వాసంశెట్టి రవికుమార్, సత్యంశెట్టి వెంకటరమణ, బండారు రమ్యలను సత్కరించారు. కార్యక్రమంలోని ఎంపీడీవో జేఏ ఝాన్సీ, వైస్ ఎంపీపీ పెంకె మంగయ్యమ్మ, కొంకుదురు సొసైటీ అధ్యక్షుడు సత్తి నాగిరెడ్డి, కొమరిపాలెం ఉపసర్పంచ్ కొవ్వూరి సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

పెదపూడి: ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం ఉత్తమ సేవలందించేవారికి అవార్డులు సాధ్యమవుతాయని ఎంపీపీ కేతా తులసి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 9 కేటగిరిల్లో గ్రామాల్లో వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలందించిన సర్పంచులు, కార్యదర్శులకు అవార్డులు అందజేశారు. రామేశ్వరం సర్పంచ్ కొటికలపూడి చినబాబు, కార్యదర్శి అచ్చిరాజు, కాండ్రేగుల సర్పంచ్ కేవీవీ సత్యనారాయణ, పుట్టకొండ సర్పంచ్ వల్లు వెంకటరమణ, పైన సర్పంచ్ సుందరపల్లి ప్రమీలకి, చింతపల్లి సర్పంచ్ కొల్లు లోవకుమారి, దోమాడ సర్పంచ్ మీనవల్లి శారదదేవి, కైకవోలు సర్పంచ్ నూని పట్టాభిరామన్న చౌదరి తదితరులకు అవార్డులు అందజేసి ఘనంగా సత్కరించారు.

9 పంచాయతీలకు ఉత్తమ అవార్డులు

రాజానగరం: మండలంలోని 9 పంచాయతీలకు వివిధ కేటగిరీలలో ఉత్తమ అవార్డులు లభించాయి. జాతీయ పంచాయతీ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఈ అవార్డులను ఆయా పంచాయతీ కార్యదర్శులు డీఎల్‌పీఓ జె.సత్యనారాయణ, ఎంపీడీఓ బి.రామారావు నుంచి అందుకున్నారు. సుపరిపాలనలో రాజానగరం, నీటి సమృద్ధిలో నామవరం, స్వయం సమృద్ధితో మౌలిక సదుపాయాల కల్పనలో దివాన్ చెరువు, సామాజిక భద్రతలో భూపాలపట్నం, మెరుగైన జీవనోపాదులు అందించడంలో వెలుగుబంద, పచ్చదనం - పరిశుభ్రతలో ముక్కినాడ, మహిళ స్నేహపూర్వకతలో కొత్త తుంగపాడు, పిల్లల స్నేహపూర్వకతలో పాత తుంగపాడు, ఆరోగ్యంలో నరేంద్రపురం పంచాయతీలకు ఈ అవార్డులు వరించాయి. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ బొజ్జిరాజు, సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

బిక్కవోలు: సోమవారం మండలంలోని బలభద్రపురంలో సర్పంచ్ బుంగా రామారావు ఆధ్వర్యంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పందలపాక పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ సబ్బారపు పద్మావతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామానికి చెందిన పారిశుధ్య కార్మికులను సత్కరించారు.

గోకవరం: గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర ఎంతో కీలకమని గోకవరం ఎంపీపీ సుంకర శ్రీవల్లి, జెడ్పీటీసీ దాసరి శ్రీరంగ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం నిర్వహించారు. కొత్తపల్లి, కామరాజుపేట పంచాయతీలు ఆరు చొప్పున అవార్డులు, గోకవరం పంచాయతీ నాలుగు అవార్డులు గెలుచుకున్నాయి. ఆయా పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులకు ఎంపీపీ, జెడ్పీటీసీలు అవార్డులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు సుంకర వీరబాబు, బద్దిరెడ్డి అప్పన్నదొర, నరాలశెట్టి నర్సయ్య, తోలేటి రాంప్రసాద్, ఈఓపీఆర్డీ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీతానగరం: మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్పంచ్‌లు, కార్యదర్శులు సమావేశంలో ఎంపీడీవో రమేష్ మాట్లాడుతూ వంగలపూడి, సింగవరం, సీతానగరం, చినకొండేపూడి, ఉండేశ్వరపురం, రఘుదేవపురం, మునికూడలి, నాగంపల్లి, రాపాక పంచాయతీలు పలు సేవలపై అవార్డులను గెలుసుకున్నాయన్నారు.

గ్రామ స్వరాజ్య స్థాపనే లక్ష్యం

అనపర్తి: మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపనే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల పరిధిలో ఉత్తమ పంచాయతీలుగా ఎంపికైన కొప్పవరం, అనపర్తి, పులుగుర్త, లక్ష్మీనరసాపురం, కుతుకులూరు, పాలమూరు సర్పంచ్‌లు కర్రి బుల్లిమోహన్‌రెడ్డి, వారా కుమారి, కాకరపర్తి వేణు, దాట్ల కిరణ్‌రాజు, గొల్లు హేమతులసి, గుడాల ధనలక్ష్మిలను సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఎంసీ చైర్మన్ కృష్ణారెడ్డి, ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ, జెడ్పీటీసీ సత్తి గీతావరలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి ఇంటి ముంగిటకే పథకాలను అందిస్తుందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు పులగం బుల్లిరెడ్డి, కర్రి దాసు, కుతుకులూరు ఎంపీటీసీ సత్తి దొరయ్యరెడ్డి, షణ్ముఖి చిట్టిరాజు తదితరులు పాల్గొన్నారు.